# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ - ప్రజా శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 07, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -06 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఏ క్షణమైనా దాడులకు సిద్ధం... భారత వాయుసేన సన్నద్ధతను ప్రధానికి వివరించి ఎయిర్ చీఫ్ మార్షల్



2

- పాక్‌తో ఉద్రిక్తత.. మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ
- వాయుసేన సంసిద్ధతపై ప్రధానికి ఐఏఎఫ్ చీఫ్ నివేదిక
- వేగవంతమైన దాడులకు సిద్ధంగా అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు

## భారత్-పాక్ ఉద్రిక్తతలు.. మోదీకి కాల్ చేసిన పుతిన్ పూర్తి మద్దతుగా ఉంటామని హామీ



- పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్
- దాడికి పాల్పడిన వారిని, వారికి మద్దతు ఇచ్చిన వారిని శిక్షించాలన్న రష్యా అధినేత
- భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న బలమైన మైత్రి

2లో

## ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ



- ఏప్రిల్ 22 పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ
- పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని ప్రధానికి వివరించిన రక్షణ కార్యదర్శి

## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్



2

- వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్
- టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక
- ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి
- టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య



2

## మిస్ వరల్డ్ పోటీలు... హైదరాబాద్ కు చేరుకుంటున్న అందాల భామలు

- 120 దేశాల నుంచి సుందరీమణులు, ఇప్పటికే పలువురి రాక ప్రారంభం

### అకాల వర్షాలతో పంట నష్టపోయిన

# ప్రతి రైతును ఆదుకుంటాం

## రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి...

- పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయం
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి... కొనడంలేదనే మాట రాకూడదు
- విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- -ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు
- జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్...మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచన
- 2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- ప్రాథమిక నివేదిక అందించిన అధికారులు



అమరావతి:- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. మిగతా.. 2లో



వివరాలు 2లో..

## ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ'

- కడపలో 27, 28, 29 తేదీల్లో మహానాడు
- ఈ నెల 18వ తేదీ నాటికి రాష్ట్ర స్థాయి కమిటీలు మినహా మిగిలిన అన్ని కమిటీలూ వేయాలి
- రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రపంచం దృష్టి అమరావతి మీదకు మళ్లింది
- జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది అవుతుంది

అమరావతి: 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కడపలో 27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ నాటికి రాష్ట్ర స్థాయి కమిటీలు మినహా మిగిలిన అన్ని కమిటీలూ వేయాలని సూచించారు. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీలు వేయనున్నట్లు వివరించారు. రాజధాని

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

### తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన

- సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన
- మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి



2లో

# ఎవరిమీద మీ సమరం..?

## సమరం కాదు.. సమయ స్ఫూర్తి కావాలి

హైదరాబాద్: ఉద్యోగ సంఘాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమరం అంటున్నారు.. ఎవరిమీద?. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు. ఉద్యోగులంతా మా కుటుంబ సభ్యులే. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలిస్తున్నారు. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా. సమరం కాదు.. సమయ స్ఫూర్తి కావాలి. ఏవైనా సమస్యలు ఉంటే చర్చకు రండి.. చర్చిందాం. రాజకీయ నాయకుల్లో ఉద్యోగులు పావుగా మారొద్దు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన బాధ్యత ప్రభుత్వ సంఘాలకు లేదా? అని ప్రశ్నించారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే



ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు.

మిగతా.. 2లో

- మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా
- ఏవైనా సమస్యలు ఉంటే చర్చకు రండి.. చర్చిందాం.
- ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు
- ఉద్యోగులంతా మా కుటుంబ సభ్యులే
- మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలిస్తున్నారు.
- ఉద్యోగ సంఘాలపై సీఎం రేవంత్ ఆగ్రహం



2

## అకాల వర్షాలతో అపార నష్టం..

### రైతులకు బాసటగా వైఎస్సార్‌సీపీ

- ఏపీలో అధికార యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది
- రైతులు నష్టపోతుండా ప్రభుత్వం సరైన చర్యలేవీ చేపట్టలేదు
- అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించండి...

# మేడారం, భద్రాచలం, బాసరకు జాతీయ రహదారులతో అనుసంధానం

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం: నితిన్ గడ్కరీ
- పుణ్యక్షేత్రాలకు జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామన్న గడ్కరీ
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టీకరణ





కాగజ్‌నగర్:తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో పర్యటించిన ఆయన, సుమారు రూ. 3,900 కోట్ల విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందని, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ఆదివాసీల గడ్డ అని ఆయన గుర్తుచేశారు.

కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ, ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో రోడ్డు మార్గాల వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణాన్ని కేంద్రం పెద్ద ఎత్తున చేపడుతోందని గుర్తుచేశారు. మెరుగైన రహదారులున్న దేశాలే అభివృద్ధి చెందిన దేశాలుగా గుర్తింపు పొందుతాయని పేర్కొన్నారు. దేశ ప్రగతికి వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే నాలుగు అంశాలు మూలస్తంభాలని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలంగాణ అభివృద్ధి పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉందని చెబుతూ, రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ప్రాజెక్టులను గడ్కరీ ప్రస్తావించారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం, నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు కీలకమైన కారిడార్ పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు భద్రాచలం, బాసర, మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. మిగతా.. 2లో



2

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.. ఈ దశలో సమ్మె చేయొద్దు

హైదరాబాద్: ఆర్టీసీ సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు మంత్రిని కలిసి తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమస్యలను వినడానికి

మిగతా.. 2లో

### కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు

## కనెక్టివిటీని పెంచడమే మోదీ సర్కార్ లక్ష్యం

### తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటింది

కాగజ్‌నగర్: కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.3,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. "జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో



మిగతా.. 2లో

# ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

అమరావతి: బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

### ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

అమరావతి: రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారని, ఆ విషయాన్ని హిందూపురం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. వీలైతే అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని... విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.

## ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ఢిల్లీ: పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం. ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది. ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

## భారత్-పాక్ ఉద్రిక్తతలు..

# మోదీకి కాల్ చేసిన పుతిన్

ఇంటర్నెట్‌డెస్క్: భారత్–పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతామండలి లో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోదీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్థన లేదని పేర్కొన్నారు.

## 'ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?'

పెద్దపల్లి: మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్ ఎదురు ప్రశ్నించారు. 'కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటి?, మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపోవాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండి' అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు బండి సంజయ్. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

## మిస్ వరల్డ్ పోటీలు... హైదరాబాద్ కు చేరుకుంటున్న అందాల భామలు

హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తెలంగాణ రాజధాని హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మే 7వ తేదీన ప్రారంభమై జూన్ 2 వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల కోసం నగరం వేదిక కానుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే హైదరాబాద్‌కు తరలివస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి వస్తున్న అందగత్తెలతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సందడి వాతావరణం నెలకొంది. విదేశీ ప్రతినిధుల రాక ఈరోజు నుంచి మరింత పెరగనున్న నేపథ్యంలో, వారికి తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికేందుకు పర్యాటక శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసింది. విమానాశ్రయంలో ప్రత్యేక లాంజ్‌లతో పాటు, సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పటికే మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే జాన్సన్‌వాన్ రెన్స్‌బర్గ్ సహా దాదాపు 90 మంది పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని నిర్వాహకులు వెల్లడించారు. విమానాశ్రయంలో పర్యాటక శాఖ అధికారులు వీరికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అనంతరం వారిని బస ఏర్పాటు చేసిన హోటళ్లకు తరలించారు. ఇదిలా ఉండగా, ఈ పోటీలకు పాకిస్థాన్ నుంచి ప్రతినిధులు పాల్గొనడం లేదనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇటీవల భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్థాన్ సుందరీమణులు ఈ పోటీలకు దూరంగా ఉంటున్నారని సమాచారం. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, ఈ క్రమంలోనే పాకిస్థానీలు ఏప్రిల్ 29 నాటికి దేశం విడిచి వెళ్లాలని సూచనలు అందాయని, ఈ పరిణామాల నేపథ్యంలోనే మిస్ వరల్డ్ పోటీల్లో పాక్ ప్రాతినిధ్యం ఉండకపోవచ్చని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

మొదటి పేజి తరువాయి



2,224 హెక్టార్లలో వరిపంట నష్టం

అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు.

138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.

### ధాన్యం కొనలేదనే మాట రాకూడదు

రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

అధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలి

విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

### విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినందన

అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

# ఎవరిమీద మీ సమరం..?

మొదటి పేజి తరువాయి



బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదు.స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణను మళ్లీ కోతుల గుంపుకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదాం. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? ఎందుకు మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. ప్రతీ నెలా ఏడు వేల కోట్లు ప్రతీ నెలా కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వానిది. గత పాలకులు 8500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారు. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి.. అవన్నీ వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలే. కేవలం పదహారు నెలల్లో మేం 30 వేల కోట్ల నగదు రైతుల ఖాతాలకు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికిబకాయి పెట్టి వెళ్లారు. ప్రాజెక్టులు కట్టామని చెప్పి .. కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా?. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం అని అంటున్నారు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# మేడారం, భద్రాచలం, బాసరకు జాతీయ రహదారులతో అనుసంధానం

మొదటి పేజి తరువాయి



మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు రవాణా మరింత సులభతరం కానుందని అన్నారు. రాష్ట్రాల మధ్య అనుసంధానాన్ని పెంచేందుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఇందులో భాగంగా జోజిలా పాస్ టన్నెల్ వంటి క్లిష్టమైన నిర్మాణాలను కూడా చేపట్టినట్లు వివరించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చేపట్టిన చర్యలను ప్రస్తావిస్తూ, నూతనంగా నిర్మించిన అంబర్‌పేట్ ఫ్లైఓవర్ ను కూడా నేడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, రవాణా ఖర్చు తగ్గింపు లక్ష్యంగా పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. "రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించుకోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుంది" అని నితిన్ గడ్కరీ తెలిపారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.. ఈ దశలో సమ్మె చేయొద్దు

మొదటి పేజి తరువాయి

సమస్యలను వినడానికి సీఎంతో పాటు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికుల సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సంస్థ ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి కోలుకుంటోందని, సమస్యలు తగ్గుతున్నాయని వివరించారు. ఈ దశలో సమ్మె చేయవద్దని కార్మిక సంఘాల నేతలకు సూచించారు. "సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీని నిర్వీర్యం చేసింది. కొత్తగా ఒక్క బస్సు కొనలేదు.. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఉద్యోగుల సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకున్నారు. కాంగ్రెస్ హయాంలో సంస్థ ఉద్యోగులకు బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ రూ.1039 కోట్లు చెల్లించాం. సీసీఎస్ బకాయిలు రూ.345 కోట్లు చెల్లించాం. 1500 మందికి కారుణ్య నియామకాలు పూర్తి చేశాం. ఆర్టీసీలో కొత్తగా 3,038 మంది నియామకానికి అనుమతి ఇచ్చాం." అని పొన్నం ప్రభాకర్ వారికి వివరించారు.

# ఏ క్షణమైనా దాడులకు సిద్ధం...

### భారత వాయుసేన సన్నద్ధతను ప్రధానికి వివరించి ఎయిర్ చీఫ్ మార్షల్



ఢిల్లీ: పాకిస్థాన్‌తో సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత వాయుసేన పూర్తి కార్యాచరణ సంసిద్ధతతో ఉందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్పష్టం చేశారు. ప్రధాని మోదీతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన వాయుసేన సంసిద్ధత, సరిహద్దుల్లో ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర నివేదిక అందించారు. నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ప్రధాని మోదీకి నౌకాదళ సంసిద్ధతపై వివరించిన మరుసటి రోజే, వాయుసేనానితో ప్రధాని భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం తరచూ కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతున్న తరుణంలో ఈ సమీక్షలు జరుగుతున్నాయి. పాకిస్థాన్ నుంచి ఎలాంటి దుస్సాహసం ఎదురైనా తక్షణమే, దీటుగా స్పందించేందుకు వాయుసేన సర్వసన్నద్ధంగా ఉందని ఐఏఎఫ్ చీఫ్ ప్రధానికి భరోసా ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

యుద్ధ విమానాల గస్తీ, అప్రమత్తత

పశ్చిమ సరిహద్దు వెంబడి వైమానిక దళం నిరంతరం గస్తీ నిర్వహిస్తోందని, సుదూర ప్రాంతాల వరకు నిఘా కొనసాగుతోందని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు. అన్ని కీలక వైమానిక స్థావరాల్లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను అత్యంత అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా, ఆపరేషనల్ రెడీనెస్ ప్లాట్‌ఫామ్స్ కింద, పూర్తి ఆయుధ సంపత్తితో కూడిన యుద్ధ విమానాలను సిద్ధంగా ఉంచామని, అత్యవసర ఆదేశాలు అందిన కొద్ది నిమిషాల్లోనే అవి గాల్లోకి లేచి శత్రువుపై విరుచుకుపడగలవని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.

రఫేల్స్‌తో పెరిగిన బలం

ప్రస్తుతం ఐఏఎఫ్ అమ్ములపొదిలో చేరిన అత్యాధునిక 4.5 జనరేషన్ రఫేల్ యుద్ధ విమానాలు వాయుసేన పాటవాన్ని గణనీయంగా పెంచాయని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. 300 కి.మీ పైగా దూరంలోని భూతల లక్ష్యాలను ఛేదించగల 'స్కాల్ప్' క్రూయిజ్ క్షిపణులు, 120–150 కి.మీ దూరంలోని శత్రు విమానాలను కూల్చగల అత్యాధునిక 'మీటియోర్' ఎయిర్–టు–ఎయిర్ క్షిపణులతో ఈ విమానాలు సన్నద్ధంగా ఉన్నాయి. వేగవంతమైన, కచ్చితమైన దాడులు చేయడంలో రఫేల్స్ అత్యంత కీలకమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి గేమ్ ఛేంజర్‌గా మారగలవని భావిస్తున్నారు.

# అకాల వర్షాలతో అపార నష్టం..

### రైతులకు బాసటగా వైఎస్సార్‌సీపీ

గుంటూరు: ఏపీలో అధికార యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉందని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం సరైన చర్యలేవీ చేపట్టలేదని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీలో అకాల వర్షాలపై పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్లు, ముఖ్యనాయకులతో సోమవారం వైఎస్ జగన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. "కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించండి.. వారికి ధైర్యం చెప్పండి. రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక ధాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడటం ఆవేదన కలిగిస్తోంది. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కళ్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని కేడర్‌కు వైఎస్ జగన్ సూచించారు.

# ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ'

మొదటి పేజి తరువాయి

రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రపంచం దృష్టి అమరావతి మీదకు మళ్లిందన్నారు. ఆదివారం తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి మాట్లాడారు. జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది అవుతుందని, ఇప్పటి వరకూ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. "గుజరాత్ మోడల్ రాష్ట్రంలోనూ అమలవ్వాలి. సుస్థిర ప్రభుత్వం ఉండటంతో గుజరాత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వానికి ఇచ్చినంత ప్రాధాన్యం పార్టీకీ ఇస్తున్నాం. ఏడాది పాలనలోనే స్పష్టమైన మార్పు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

ముందే 'తల్లికి వందనం'

'తల్లికి వందనం' కింద చదువుకునే పిల్లలకు పాఠశాలల ప్రారంభానికి ముందే రూ.15 వేల చొప్పున అందజేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "సామాజిక న్యాయం పాటిస్తూ పదవులు ఇస్తున్నాం. ఇప్పటికే మెజార్టీ కార్పొరేషన్లకు ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఏఎంసీ ఛైర్మన్ పదవులు భర్తీ చేశాం. మిగిలిన నామినేటెడ్ పోస్టులూ త్వరలో భర్తీ చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

ఎన్నో చేశాం.. ప్రజల్లోకి తీసుకెళ్లండి..

"పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేలా పని చేయనున్నాం.

ఒకటో తేదీనే పింఛన్ల అందజేస్తున్నాం.

16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం.

'దీపం–2' కింద కోటి మందికిపైగా లబ్ధిదారులకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాం." అని వివరించిన చంద్రబాబు.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు.

## కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు

# కనెక్టివిటీని పెంచడమే మోదీ సర్కార్ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 టెక్స్‌టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం..



పొన్నూరు మే 5. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని 19 వ వార్డు ఎస్టీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొన్నూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల పాల్గొన్నారు. సూపర్వైజర్ శ్యామల మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ ముగించుకొని ఎలిమెంటరీ స్కూలుకు వెళ్లే చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసి వారిని సన్మానించి దీవెనలు అందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి దేశానికి కుటుంబానికి మంచి పేరు తేవాలని సూపర్వైజర్ తో పాటు తల్లిదండ్రులు అంగన్వాడీలు చిన్నారులకు దీవెనలు అందించారు. 3 సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని ఆమె సూచించారు. ఆటపాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ అంగన్వాడి కేంద్రాలలో అందిస్తామని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ శ్యామల సూచించారు. కార్యక్రమములో అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ కుమారి, కె వెంకటేశ్వరమ్మ, కుసుమ కుమారి ,సిహెచ్ శిరీష తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొన్నూరులో గుర్తుతెలియని వ్యక్తి మృతి..



పొన్నూరు మే 5 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రక్కన సోమవారం గుర్తు తెలియని మృతదేహాన్ని (45) స్థానికులు కొనుగొన్నారు. పోలీసులకు సమాచారం అందించగా అర్బన్ సీఐ ఎల్ వీర నాయక్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు ఎవరు, ఆత్మహత్య?, ..హత్య?..అనే కోణంలో విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డీలర్ రాజు కుటుంబం....



మడకశిర జనం రిపోర్టర్ : అన్ని దానాల కన్నా అన్నదానం ముఖ్యంగా భావిస్తారు. ఎందరో వృద్ధులు మరియు అంగవైకల్యం ఉన్న మడకశిర మండలంలో ఛత్రం గ్రామం సమీపంలో ఉన్న శ్రీ తులసి వృద్ధాశ్రమానికి రాజు కుటుంబం సోమవారం నాడు ఉదయం విచ్చేశారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాజు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించారు మరియు పండ్లు పలాలు ఇచ్చారు. రాజు కుటుంబం ఇక్కడి రావడం చాలా సంతోషమని చెప్పుకొచ్చారు .ఈ కార్యక్రమంలో డీలర్ రాజు సోదరులు రామంజి మరియు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : దగ్గర 81వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమంమండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 81వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, సుబ్బయ్య ములి.హరినాథ్ రెడ్డి , మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది.

# దళితులపై దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మే 5/ ( జనం రిపోర్టర్ ) : దేశంలో నానాటికి దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని వనపర్తి జిల్లా జాతీయ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు మాదారి భోజనాలు ఆందోళన వ్యక్తం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచార ఘటన పాలకుల వైఫల్యం అని ఆరోపించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం చేసిన దుండగులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని దళిత బాలికకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు మద్దెల కరుణాకర్ఉపాధ్యక్షులు, మరియు బాపనపల్లి అశోక్ కుమార్, మలిపెద్ది వెంకటేష్, బాపంపల్లి రమేష్,మాదారి రఘురాం, మలిపెద్ది డీలర్ వెంకటేష్, కోడె రంగస్వామి, మాదారి బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్ర పరిధిలోని నార్పల - 1 రైతు సేవ కేంద్రంలో భూసార పరీక్షా ఫలితాలు - రైతులకు అవగాహన సదస్సు ను వ్యవసాయ శాఖ మరియు రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ ఎస్ సి ఎస్)- నార్పల, మరియు ప్రాథమిక సహకార సంఘం(పి ఎ సి ఎస్)- బీ. పప్పూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకి జిల్లా భూసార పరీక్షల కేంద్ర వ్యవసాయ అధికారి ఎస్. ప్రతాప్ హాజరయ్యారు. భూసార పరీక్షలు చేయించుకోవటం వల్ల రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని, వ్యవసాయ పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా సీజన్ ఆరంభంలో మట్టి పరీక్షలు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా మట్టి నమూనాలను సేకరించి పరీక్ష చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటల సాగును మరియు ఎరువుల వాడకాన్ని చేసుకుంటే పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడిని పొందవచ్చును అని కేంద్ర వ్యవసాయ అధికారి తెలిపారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా మండలంలో ఎక్కువ శాతం సేంద్రియ కర్బనము లోపం ఉండడం గమనించినామని తెలిపారు. ఈ లోపము నివారించుకోవాలంటే ప్రతి రైతు సాగు చేసే ముందు సేంద్రియ ఎరువును తగిన మోతాదులో నేలకు అందజేయాలని రైతులకు సూచించారు. 2025- 26 సంవత్సరానికి సంబంధించి మండల వ్యాప్తంగా 660 మంది రైతుల మట్టి నమూనాలను సేకరించి, పరీక్ష చేసి వాటి ఫలితాలను రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈరోజు నార్పల గ్రామానికి సంబంధించి 30 మంది రైతుల మట్టి నమూనాల ఫలితాలను ఈ సదస్సు ద్వారా రైతులకు అందజేశామని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరము సీజన్ ఆరంభంలో రైతులు మట్టి పరీక్ష చేసుకోవాలని రైతులను కోరారు. ఈ సదస్సులో స్థానిక మండల వ్యవసాయ అధికారి సి చన్న వీరస్వామి, నార్పల రైతు సేవా సహకార సంఘం ప్రత్యేక అధికారి , ఎం. సుజన్, సీఈవో భవాని ప్రసాద్ రెడ్డి, బి. పప్పూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో శ్రీహరి రామేశ్వరరావువ్యవసాయ విస్తరణ అధికారి రాము, నార్పల మండల రైతు సేవా కేంద్రము గ్రామ వ్యవసాయాధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నేతలు



ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ మే 5 ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరులో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సోమవారం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు ఎంఆర్పిఎస్ ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పార్టీలకు అతీతంగా నిరుపేదలకు న్యాయం చేయగలరని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. అనంతరం నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు.

# ఘనంగా జనసేన

## ఎస్సీ సెల్ నాయకుడు మహేష్ జన్మదిన వేడుకలు




నరసాపురం మే 5 జనం రిపోర్టర్: ఎస్సీ సెల్ నాయకుడు మహేష్ జన్మదిన వేడుకలు సోమవారం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది.




మహేష్ తో ఎమ్మెల్యే నాయకర్ కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ మహేష్ జనసేన ఆవిర్భావం నుండి పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని అయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, మహేష్ మిత్రులు పాల్గొనిశుభాకాంక్షలు తెలిపారు.

# జీవీఎంసీ జోన్

## 8 భాజీ జంక్షన్ స్క్రాప్ కొట్టు దగ్గరలో ప్రభుత్వ భూమి కబ్జా..!!

### జీవీఎంసీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం..!!



( జనం రిపోర్టర్ ) :అక్రమ నిర్మాణానికి కోమ్మకాస్తున్న 21086 472 వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ ... చోద్యం చూస్తున్న జీవీఎంసీ రెవెన్యూ విభాగం ఉన్నత అధికారులు...!!!

# వృద్ధుల కోసం వేసిన ప్రేమ పాత మంచంలా కాదు

## ఇది సేవకు నిలిచే నూతన ఆదర్శం!




పొదిలి ( జనం రిపోర్టర్ ) : నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమం లో ఓ బాధాకర ఘటన జరిగింది. వృద్ధులు ఉపయోగించుకునే ఒక పాత మంచం పూర్తిగా విరిగిపోవడం వల్ల ఒక వృద్ధుడు కింద పడిపోయారు. ఇది చూస్తే మనసు కలుచుకుంటుంది. వెంటనే ఈ విషయాన్ని ఆశ్రమ నిర్వాహకులు హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ టిమ్ అడ్మిన్లకు తెలియజేశారు.అలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మంది ఆలస్యం చేస్తారు. కానీ, హోప్స్ ఫౌండేషన్ ఆ మాట అర్థమయ్యేలోపే, మంచం కొనుగోలు చేయడానికి అవసరమైన మొత్తం పంపి, వృద్ధాశ్రమానికి కొత్త మంచాన్ని అందించారు. ఇది వాళ్లు చేస్తున్న సేవాసంకల్పానికి అద్దం పడే ఘటన.వృద్ధులను “బాధ్యతగా” కాకుండా “బంధంగా” చూస్తూ, వారి కోసం తనను తాను అంకితం చేసుకోవడం చాలా గొప్ప విషయం. హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు నిజంగా ప్రశంసనీయమైనవే. అడిగిన వెంటనే సహాయం చేయడం అనేది మాటల్లో కాదు, కార్యంలో కనిపించింది.ఈ సంఘటన మనకు గుర్తు చేస్తుంది %-% సహాయం చేయడానికి పెద్ద విరాళాలు అవసరం లేదు. చిన్న చర్యలు కూడా పెద్ద మార్పు తీసుకువస్తాయి. ఒక మంచంతో పాటు ఓ వృద్ధుడికి మనసు నిండిన భద్రత, ఆరాంతం అందించారు హోప్స్ వారు.ఈ సందర్భంలో వారి సేవాభావానికి హృదయపూర్వక నమస్కారాలు! అలాంటి ఆదర్శ సంస్థలు మరెన్నో జన్మించాలి అదే మన ఆశ.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులు.

## జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.



ఎటపాక మే 5 ( జనం రిపోర్టర్ ) : హైదరాబాదులోని మేడ్చల్ లో మే 3, 4 వ తేదీలలో జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఎక్విప్పడ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెండు బంగారు పతకాలు మరియు ఒక రజిత పతకం సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రాంరెడ్డి తెలిపారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేసిన డివి శంకర్రావు గారు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీల కేటగిరీలో, స్క్వాట్ - 60 కేజీలు, బెంచ్ ప్రెస్ - 55 కేజీలు డెడ్ లిఫ్ట్ - 100 కేజీలు, మొత్తం గా 215 కేజీల బరువెత్తి బంగారు పతకాన్ని సాధించారు. మాస్టర్ 2 కేటగిరీలో 74 కేజీల విభాగం లో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి అయిన మహంతి వెంకటకృష్ణాజీ రజత పతకాన్ని సాధించారు. మణుగూరుకు చెందిన పి పాండురాజు 53 కేజీ జూనియర్ విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాగా సిటీ స్టైల్ జిమ్ లో ప్రాక్టీస్ చేసి ఇంతకుముందు ఉమ్మడి



ఖమ్మం జిల్లా లో బంగారు పతకం సాధించిన డివి శంకర్రావు గారికి బైపాస్ సర్జరీ అయినప్పటికీ కూడా రాబోయే రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించాలని ఆకాంక్షిస్తూ పాకాల దుర్గా ప్రసాద్ దంపతుల నేత్రుత్వం లో, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం వారు, భద్రాద్రి కళా భారతి సంఘం వారు గత ఏప్రిల్ నెలలో అభినందించి సత్కరించిన విషయం జిల్లా వాసులకు తెలిసిన విషయమే. అందరి అభినందనలు మరియు ఆశీర్వాదములతో వెళ్లిన డీవీ శంకర్రావు జిల్లాకు బంగారు పతకం సాధించటం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డివి శంకర్రావు మాట్లాడుతూ తన కోచ్ జీవి రామిరెడ్డి కఠోర శిక్షణ వల్ల మరియు అసోసియేషన్ సభ్యులైన డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి, గుగులోతు శోభ నాయక్ ల ప్రోత్సాహం తో ఈ విజయం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, తాండ్ర వెంకటరమణరావు. పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, తదితరులు అభినందించడం జరిగింది.

# పాలకుర్తి , అంతర్గం అధ్యక్షులతో ముఖ్య నాయకులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న

## ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 05. సోమవారం రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి , అంతర్గం అధ్యక్షులతో ముఖ్య నాయకులతో గూగుల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు.పాలకుర్తి మండలం కుక్కల గుడూరు లో జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధి గా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, నాయకులు ఐ టి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణు గోపాల్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం పరిశీలకులు రాఘవరెడ్డి, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు.

# 20 న సమ్మెకు సింగరేణి చైర్మన్ ఎన్. బలరాం కు సమ్మెనోటీసు అందించిన సింగరేణి కార్మిక సంఘాలు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 05. బొగ్గుపరిశ్రమ రక్షణ,నూతన బొగ్గు గనులు,4 లేబర్ కోడ్ ల రద్దు,. కనీస వేతనం 26వేలు, సమాన పనికి సమాన వేతనం తదితర 17 డిమాండ్ల పరిష్కారం కై, సింగరేణిలో ఈనెల 20న. సమ్మె చేసేందుకు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ మేరకు హైదరాబాదులో సింగరేణి భవన్ లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ని కలిసి సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది.సమ్మె నోటీసును ఇచ్చిన వారిలో ఎచ్ ఎం ఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహమ్మద్,జి ఎల్ బి కే ఎస్, ఐఎఫ్టియు జనరల్ సెక్రెటరీ జె.సీతారామయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కామెర.గట్టయ్య, ఎఐఎఫ్టియు అధ్యక్షులు జి.రాములు, టిఎన్టియుసి జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్, ఎస్ జి కే ఎస్ అధ్యక్షులు మహేందర్ లు ఉన్నారు.సమ్మె నోటీసును డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి శ్రీనివాసులు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో ప్రధానంగా, సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను అమ్మకానికి, కేంద్ర ప్రభుత్వం. పూనుకుందని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయ మైందన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో



పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని, కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని, తదితర 17 డిమాండ్లతో 20న. సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.కార్యక్రమంలో టిఎన్టియుసి అధ్యక్షులు బోసు కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు, కృష్ణ, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శిశువును మాత స్త్రీ సంక్షేమ శాఖకు అప్పగింత.



పొన్నూరు మే 5. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా, పొన్నూరు ఈనెల4వ తేదీన పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామంలో అప్పుడే పుట్టిన మగ శిశువును పంటపొలాల్లో వదిలి వెళ్లిన నేపథ్యంలో శిశువును పొన్నూరులో నీ నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ వైద్య పరీక్షలు చేసి సంరక్షణలో ఉంచారు. సోమవారం శిశువును పొన్నూరు ఐసిడిఎస్ సిబ్బందికి అప్పజెప్పారు. గుంటూరు శిశు సంరక్షణ కేంద్రానికి శిశువును తరలిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పిల్లల అధ్యయ నిపుణురాలు డాక్టర్ షేక్ .రేష్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన.




పొన్నూరు మే 5. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా, పొన్నూరు ప్రభుత్వం విద్యారంగంలో అవలంబిస్తున్న అశాస్త్రీయ అసంబద్ధ విధానాలకు నిరసనగా రాష్ట్ర ఏపీటీఎఫ్ సంఘం పిలుపుమేరకు సోమవారం పొన్నూరు ఏపీటీఎఫ్ సంఘం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి తహసిల్దార్ మహమ్మద్ జియా ఉల్ హక్ వినతి పత్రం అందించారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. రాష్ట్రకార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న నియోజకవర్గం ఎమ్మెల్యే



జనం న్యూస్:బుక్కరాయసముద్రం : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని షిర్డీ సాయి కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ప్రజల నుండి వివిధ సమస్యల పై 400 పైగా అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రధానంగా తాగునీటి సమస్యలు మరియు రెవెన్యూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించామని రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారం చూపడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీ సర్వేల వల్ల గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక లో వచ్చిన ఆర్జీలపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

### కరం మామిడి తోటకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

### కొత్త శ్రీనివాస్ రెడ్డి..నేలరాలిన మామిడి తోటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకుల బృందం...




చిగురుమామిడి : జనం న్యూస్:అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి తరలించాలని,బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,గునుకులపల్లె,గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడి తోటలను,తడిసిన వరి ధాన్యాన్ని,మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు.పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కొత్త శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో గాలివాన బీభత్సవం సృష్టించిందని దీంతో పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు విరిగిపోయయని,ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు.ముదిమణిక్యం గ్రామంలో జక్కుల రవి,జక్కుల మహేష్ లకు చెందిన దాదాపు 10ఎకరాల మామిడి తోటలో కాయలు గాలివానకు పూర్తిగా నేలరాలాయి.గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీఉపసర్పంచ్ అన్నాడి నరసింహారెడ్డికి చెందిన దాదాపు 150చెట్ల మామిడికాయలు పూర్తిగా నేలరాలా రాలాయి.దేవనూరి సదానందం,అనిల్ కుమార్ ల మామిడి తోటలోని



కాయలు గాలివానకు రాలిపోయాయి. గుణుకులపల్లి గ్రామానికి చెందిన కరివేద కిషన్ రెడ్డి మూడు ఎకరాల తోట,కూన రామస్వామి,ఉప్పుల భూపతిరెడ్డిల తోటలోని కాయలు నేలమట్టమయ్యాయి.బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మామిడి అంజయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి 50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్, మాజీఉపసర్పంచ్ లు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి,గ్రామ శాఖల అధ్యక్షులు బోయిని రమేష్, కల్వాల సంపత్ రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి,బండి అంజిరెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను కేసీఆర్ ప్రభుత్వం తిరోగమనంలో పడేసింది....

-ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్....




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:మే 05. ఆర్జీ-2 ఐఎన్టియుసి కార్యాలయం లో ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యం లో ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రెస్ మీట్ లో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను కేసీఆర్ ప్రభుత్వం తిరోగమనంలో పడేసింది. 2014 నుండి 2023 వరకు కొత్త క్వార్టర్ల నిర్మించలేదు, డిస్మిస్అయినా కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వలేదు,కొత్త మైన్స్ తీసుకురాలే ,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సు నిర్మించలేదు.కొత్త బావులు తవ్వలేద్, రెండు బావులు ప్రైవేట్ కంపెనీ కి (వారికి సంబంధిచిన వాళ్ళ కి ) కట్టబెట్టడం జరిగింది.మెడికల్ అన్ ఫిట్ ల పేరుతో దందాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో ఎన్నడూ లేని విధంగా, ఒక్క రూపాయి కూడా ఎంప్లాయ్ నుండి తీసుకోకుండా ప్రమాద%శీ%లో మరణిస్తే "ఒక కోటి యాబై లక్షల" రూపాయల ఇన్సూరెన్సు, అలాగే "కాంట్రాక్ట్ కార్మికులకు యాబై లక్షల రూపాయల ఇన్సూరెన్సు" చేపించడం జరిగింది,డిపెండెంట్ జాబ్స్ అంభేద్కర్ సాక్షి గా అర్డర్స్ఇవ్వడం,128 మందికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడం,10 సంవత్సరాలు అయిన కెసిఆర్ తట్టెడు మట్టి కూడా తియ్యని నైని బ్లాక్స్ ని మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠగా తీసుకొని మా ఎనర్జీ శాఖ మంత్రి బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు ఓపెన్ చేసి పది మిలీనియం టన్నుల బొగ్గు తీయడం మొదలుపెట్టారు.కారుణ్య నియమాల వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు చేయడం తో పాటు 200 మందికి ఆర్డర్స్ కూడా ఇవ్వడం, భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 25 వే యిల




కాంట్రాక్ట్ కార్మికులకు 5000 బోనస్ ఇవ్వడం, అలాగే సింగరేణి కార్మికులకు 1.97 లక్షలు చొప్పున బోనస్ ఇవ్వడం జరిగింది. 20 వెయ్యిలకోట్ల రూపాయల టర్నోవర్ నుండి 40 వెయ్యిల వరకు సింగరేణి చైర్మెన్, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో , ముఖ్యంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ స్వంత ఇంటి కల సాకారం చేరుకోవడం కోసం కృషి చెయ్యడం,రాజస్థాన్ లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా అ రాష్ట్రం ప్రభుత్వం తో 31 వెయ్యిల కోట్ల రూపాయల తో థర్మల్ , హైడల్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది.రానున్న రోజుల్లో మా ఐఎన్టియుసి యూనియన్ సంజీవ రెడ్డి ఆదేశాలతో, జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో అవుతుందని,అలాగే పెర్క్ పైన ఇన్కమ్ ట్యాక్స్ కూడా రద్దు చేపిస్తాము, విజిలెన్స్ పెండింగ్ లో ఉన్న వాళ్ల కోసం కూడా కృషి చేస్తాము,మారు పేరుల సమస్య కూడా పరిష్యరిస్తాము, హైదరాబాద్ తో పాటు, సింగరేణి ప్రాంతంలో కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేస్తాము, నైని లో 800%ఇ%2 మెగావాట్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం, కొద్ది రోజులలో జైపూర్ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ లో, 800 మెగా వాట్ ప్లాంట్ స్టార్ట్ చేపిస్తాము, ఇప్పుడు మన సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు చేస్తున వారిలో 1900 మంది మహిళా ఉద్యోగులు, సుమారు 20 వేయిల మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉద్యోగాలు ఉన్నారు, వారి కోసం ప్రత్యేకంగా ఒక ఐటీ కంపెనీ (సాఫ్టవేర్ కంపెనీ) ఏర్పాటు చేపిస్తాం,రామగుండం, భూపాలపల్లి గోదావరి నది ఒడ్డున లేటరైట్, లైమ్ స్టోన్ నిలువలు ఉన్నాయి కాబట్టి రెండు సిమెంట్ కంపెనీలు ఓపెన్ చేసి, వాటిద్వారా 3000 మందికి ఉపాధి కలిపిస్తాం.గత కెసిఆర్ ప్రభుత్వం హయాం లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒక శాతం కూడా జీతం పెంచించిన దాఖలాలు లేవ్, అసెంబ్లీ సాక్షిగా సింగరేణి లో అసలు కాంట్రాక్టు కార్మికులు లేరు అని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఒక కోటి మందికి ఉద్యోగాలు మినిమం వేజెస్ ఇవ్వడం జరుగుతుంది.మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగూడెం లో జీకే 5 మెగా ఓసీపీ ,ఇల్లందులో జేకే ఓసీపీ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే..అందుకే సింగరేణిలో ఉన్న అందరూ కార్మికులు పెద్దలు సంజీవ్ రెడ్డి, పెద్దలు జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ని బలపరుస్తున్నరు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తున్నారు . రానున్న రోజుల్లో కూడా మీ అందరి మద్దతు, సహకారం ఐఎన్టియుసి, కాంగ్రెస్ పార్టీ ఉండాలి వారు కోరారు.ఇందులో సెంట్రల్ నాయకులు ,బ్రాంచ్ నాయకులు ,పిట్ నాయకులు పాల్గొన్నారు.

## 20న. జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలి....

-సిఐటియు జిల్లా కోశాధికారి రామాచారి...




రామగుండం: జనం రిపోర్టర్:రామగుండం: మే 05.మే 20న. జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కుందన పల్లి ఐఓసిఎల్, ఎచ్ పి సి ఎల్ డిపో మేనేజర్లకు సమ్మె నోటీసులు ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి రామాచారి మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిర సిస్తూ మే 20న. దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఫెడరేషన్లు




పిలుపునిచ్చాయి, కనీస వేతనం రూ 26 వేలు నిర్ణయించాలని, కార్మికుల్ని పట్టు బానిసరిగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వసంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలనీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని, తదితర డిమాండ్లతో మే 20న. జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐఓసీఎల్ డిపో వద్ద సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం.రామాచారి గిట్ల. లక్ష్మారెడ్డి, ఐఓసీఎల్ నాయకులు సంపత్, మారుతి, అక్కపాక.శంకర్, ముత్తునూరు సంపత్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..




చిగురుమామిడి: జనం రిపోర్టర్:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్,గుండ శ్రీనివాస్ లు సోమవారం పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మల్లం సదానందం తల్లి బాలవ్వ,చెరుకు సమ్మయ్య తండ్రి చేరుకు ఐలయ్య ఇటీవల అనారోగ్యాలతో మృతిచెందగా వారి కుటుంబాలను వారు పరామర్శించి మృతికి




గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.ఆధర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పొలవేణి రాములు, చెరుకు రంజిత్,చెరుకు అభిషేక్ చెరుకు అజయ్,తదితరులు ఉన్నారు.

## : ఇష్టానుసారంగా రేషన్ పంపిణీ గగ్గోలు పడుతున్న లబ్ధిదారులు




నార్పల : జనం రిపోర్టర్: మండల వ్యాప్తంగా రేషన్ పంపిణీ అస్తవ్యస్తంగాను, గందరగోళంగాను ఉందని లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నామని సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 52 రేషన్ దుకాణాలుండగా అందులో 10 రేషన్ దుకాణాలు నార్పల కి చెందినవి. ఇక్కడ ఉన్న కొంతమంది రేషన్ డీలర్లు వారికి ఇష్టం వచ్చినట్లు బియ్యం పంపిణీ చేస్తుండటమే కాకుండా, ప్రశ్నించిన వారి మీదకు ఎదురుదాడికి దిగుతున్నారనేది బహిరంగ రహస్యం. మరికొంతమంది డీలర్లు రేపు రండి ఇస్తామని చెప్పి లబ్ధిదారులను పదేపదే రేషన్ దుకాణాలవద్దకు రప్పించుకుంటున్నారు. ఆశావాదంతో వెళ్లిన లబ్ధిదారులకు మా దగ్గర బియ్యం లేవు, తక్కువ స్టాకు వచ్చిందని చెప్పి వెనక్కి పంపిస్తున్నారని తీవ్ర ఆవేదనతో లబ్ధిదారులు వాపోయారు. గగ్గోలు పడుతున్న లబ్ధిదారులులి డీలర్లు రేషన్ బియ్యాన్ని ఎప్పుడు పంచడం ప్రారంభిస్తారో, ఎప్పుడు బియ్యం ఇవ్వటం ఆపేస్తారో సరైన సమాధానం తెలియక లబ్ధిదారులు తికమక పడుతున్నారు. కొన్నిచోట్ల రేషన్ దుకాణాల యందు ఇచ్చే బియ్యం సరఫరా కొలతలలో చాలా విచిత్ర వైఖరిని అవలంబిస్తుండటం గమనార్హం. డీలరు ప్రతి రేషన్ లబ్ధిదారునికిచ్చే బియ్యంలో దాదాపుగా ఒకటిన్నర కేజీ నుంచి మూడు కేజీల వరకు డీలర్ కి కలసి రావడానికి డబ్బాతోనో లేదా గోని సంచులు పెట్టి బియ్యాన్ని తూకం వేసి పంపిణీ చేస్తుండటం విశేషం. ఇదే విధమైనటువంటి తూకాలను మండల వ్యాప్తంగా జరుగుతున్నదనేది బహిరంగ వాస్తవం. మండల పరిధిలోని ఒక గ్రామంలో నూతనంగా నియమించబడ్డ ఒక డీలర్ తమకు రేషన్ స్టాక్ 30 ప్యాకెట్లు తక్కువగా వచ్చినందుకుగాను అందరికీ బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే తాము స్కేలు మీద గోలి సంచులు పెడుతున్నామని లబ్ధిదారులకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న డీలర్లు ఎలా వ్యవహరిస్తున్నారంటే ఇష్టముంటే బియ్యం పంపిణీ చేస్తాం లేదంటే మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు, వీలైతే డీలర్ షిప్ ని తీసేస్తారు ఇంతకుమించి ఏం చేయగలరు అనే ధీమాతో ఉన్నారంటే వారి వెనకాల ఏ రాజకీయ హస్తముందో అని ప్రజల గుసగుసలాడుకుంటున్నారు. మొత్తం మీద నార్పల మండలంలో కొందరు రాజకీయ ప్రజా ప్రతినిధులు మరియు లోకల్ నాయకుల మధ్య వర్గ పోరుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది సామాన్యులే అని లబ్ధిదారులు వాపోతున్నారు

## క్షేత్ర పర్యటనలు చేయని పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్

జనం రిపోర్టర్:మండల వ్యాప్తంగా రేషన్ పంపిణీలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని పలుమార్లు పాత్రికేయులు పౌరసరపరాల డిప్యూటీ తహసిల్దార్ కి వివరించినా కూడా ఏ రోజూ కూడా ఏ రేషన్ షాప్ వద్దకు పర్యవేక్షణకు వెళ్లకపోవడం గమనార్హం. రెండు రోజుల క్రితం గ్రామంలో జరుగుతున్న రేషన్ పంపిణీ గురించి మరియు డీలర్లకు ఎందుకు తక్కువగా స్టాక్ వచ్చిందన్న వివరాలను కనుగొనడానికి సదరు పౌరసరఫరాల తహసిల్దార్ కి చరవాణి నుంచి పలుమార్లు ఫోన్ చేసినా అటు నుంచి ఏ స్పందన లేకపోవడం విశేషం. ఇప్పటికైనా రేషన్ డీలర్లు రేషన్ పంపిణీలో వ్యవహరిస్తున్న తీరుకి అడ్డుకట్ట వేసి, లబ్ధిదారులందరికీ రేషన్ పంపిణీ సవ్యంగా జరిగేటట్లు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరారు.

## : -ఫ్లాష్.. ఫ్లాష్..!

కరీంనగర్ జిల్లా: జనం రిపోర్టర్:కరీంనగర్, సిరిసిల్లలో కంపించిన భూమి.. భూకంపం అని భయంతో బయటికి పరుగులు తీస్తున్న ప్రజలు.. రెండుసార్లు తీవ్రంగా కంపించిన భూమి.. కరీంనగర్‌తోపాటు శివారు ప్రాంతాల్లో తీవ్రంగా కంపించిన భవనాలు, ఇండ్లు..

## : మాజీ కౌన్సిలర్ నయూం భాష కు మాతృవియోగం..



పొన్నూరు మే 5 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దివంగత షేక్ కరీముల్లా సతీమణి, 21వ వార్డు మాజీ కౌన్సిలర్ నయూం బాషా మాతృమూర్తి షేక్ శంషాద్ బేగం (63) సోమవారం హఠాత్ మరణం పొందారు. శంషాద్ బేగం మరణ వార్త తెలియగానే పొన్నూరు పట్టణానికి చెందిన పలువురు ప్రింటింగ్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నవ్వడం నలభై విధాల మేలు....

## ఆరోగ్యం, ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలి....

### దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు

### ఖనిలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవ వేడుకలు...



రామగుండం:.జనం రిపోర్టర్:రామగుండం:మే 05. నాడు నవ్వు నాలుగు విధాల చేటని అనే వారని, కానీ నేడు నవ్వడం నలభై విధాల మేలని, ఆరోగ్యంతోపాటు ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలనీ, దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని దుర్గానగర్ కాలనీ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ బృందం ఆదివారం రాత్రి 'హాస్య వల్లరి' కార్యక్రమంలో అందరినీ కడుపుబ్బా నవ్వించారు. ఈ సందర్భంగా దుర్గా నగర్




కాలనీ కమిటీ, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, యాంత్రిక జీవనంలో మనిషికి మనిషికి మధ్య బాంధవ్యాలతో పాటు.. అందరూ ఒకచోట చేరి నవ్వడం కూడా కరువైందన్నారు. మొబైల్ ఫోన్లకు పూర్తిగా బానిసగామారి ఎదురెదురుగా ఉన్నా ఒకరినొకరు మాట్లాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ కాలంలో మన జీవన నడవడికతోనే హాస్యం పండేదని, కానీ ఇప్పుడు సాటి మనిషి ఎదురైనప్పుడు పొడి పొడి మాటల పలకరింపుల పదాలతో నిత్యజీవితంలో హాస్యమే కరువైందని చెప్పుకొచ్చారు. ఇక్కడ హాస్యాన్ని అందరికీ పంచాలని స్మైల్ ప్లీజ్ లాంటి సంస్థలు ముందుకు వచ్చి లాఫింగ్ క్లబ్ ను ఏర్పాటు చేసి ప్రజలను హాస్యం వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని, వారికి అందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం స్మైల్ ప్లీజ్ అధ్యక్ష కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు కాసిపాక రాజమౌళి, తాళ్లపల్లి నారాయణ, మేజిక్ హరి ప్రదర్శించిన కామెడీ స్కిట్స్, సిహెచ్ ఉపేందర్ జోక్స్ సభికులను కడుపుబ్బ నవ్వించాయి. అంతకుముందు స్థానిక దుర్గా నగర్ లోని సర్వేశ్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్లో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో లాఫింగ్ క్లబ్ సభ్యులు, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మొగరం గట్టయ్య, బంగారి మల్లేష్, జంగపల్లి పోషం, సర్వేశ్, దుర్గా నగర్ లేఔట్ కాలనీ గౌరవాధ్యక్షులు పీఎస్ అమరేందర్, అధ్యక్ష కార్యదర్శులు తూముల రాజేశ్వర్ రావు, జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు, కొల్లూరి శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ రావు, నాగేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లు కొనుగోలు చేయాలని బిజెపి శ్రేణుల ధర్నా....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మే 05. పెద్దపల్లి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ఐకెపి సెంటర్లు ఓపెన్ చేసి నెల రోజులు గడిచినా ఇప్పటికీ ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. అలాగే సన్న వడ్ల కి 500 ల రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. మొన్న కురిసిన వడగండ్ల వానకు పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 1700 ఎకరాల పంటను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తానని, చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోజు వచ్చే మబ్బులకి గాలిలోకి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు, తక్షణమే ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయాలి, 500 బోనస్ వెంటనే ప్రకటించాలి లేని యెడల రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎంత పెద్ద ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉంది అని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు,



జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, వొళ్లే తిరుపతి, రాజమంతకృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, ఆడెపు రమేష్, గుడ్ల సతీష్, చొప్పరి కృష్ణ, కోతుల సంజీవ్, శ్రీధర్ రెడ్డి, మామిడి ఉమేష్, వేణు, కనుకుంట్ల స్వామి, బర్ర సదానందం, శివ, గాదశి సతీష్, శివయ్య, పోగుల రాజు, కందుల రాజేందర్, మధుకర్, అధికారి శివ, సాయి, అంజి, ముక్కెర కుమార్, వేల్పుల శ్రీనివాస్, ఆదర్శ్ రమేష్, శ్రీనివాస్, తిరుపతి, శివ హర్ష, దిలీప్, అజయ్ నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖని లో కళోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్.....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:మే 05.సోమవారం గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆవిర్భవించిన సందర్భంగా 37వ. ఆవిర్భావ వేడుకల పోస్టర్ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ క్యాంపు కార్యాలయంలో గోదావరిఖని కాళోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించినారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈనెల మూడవ వారంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య, 37వ. ఆవిర్భావ వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవాలలో గోదావరిఖనికి చెందిన కళాసంస్థలన్నీయు తమ ప్రదర్శనలను ఇవ్వబోతున్నాయి. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు, కళాసంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ పోస్టర్ను ఆవిష్కరించిన కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, సహాయ కార్యదర్శి గద్దల శశిభూషణ్, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, కళాకారులు లెల్లెల వెంకటేశ్వరరావు, నూకల మొండి, మోహన్, మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, గుంపుల ఓదెలు, మాలేం మధు, మొదలగువారు పాల్గొన్నారు.

## ఖని లో కళోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్.....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 05.సోమవారం గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆవిర్భవించిన సందర్భంగా 37వ. ఆవిర్భావ వేడుకల పోస్టర్ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ క్యాంపు కార్యాలయంలో గోదావరిఖని కాళోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించినారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈనెల మూడవ వారంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య, 37వ. ఆవిర్భావ వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవాలలో గోదావరిఖనికి చెందిన కళాసంస్థలన్నీయు తమ ప్రదర్శనలను ఇవ్వబోతున్నాయి. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు, కళాసంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ పోస్టర్ను ఆవిష్కరించిన కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, సహాయ కార్యదర్శి గద్దల శశిభూషణ్, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, కళాకారులు లెల్లెల వెంకటేశ్వరరావు, నూకల మొండి, మోహన్, మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, గుంపుల ఓదెలు, మాలేం మధు, మొదలగువారు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

## టి పి ఏ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం



కరీంనగర్,(జనం రిపోర్టర్) :సమాజంలో సైకాలజిస్టు మెరుగైన సేవలు అందించుటకు ప్రభుత్వం రాష్ట్రంలో సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ (టి పి ఏ) జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం అన్నారు. టి పి ఏ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగరంలోని సోషల్ జస్టిస్ ఎంపవర్ మెంట్ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఐ ఆర్ సి ఏ- ప్రకృతి రిహబిలిటేషన్ సెంటర్ లో రిటైర్డ్ ఆర్డిఓ బత్తుల రామదాసు తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపినిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకాలజిస్ట సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఎలాంటి మానసిక సమస్య అయినా పరిష్కారం చూపుటు కు తమ సంస్థ చెందిన సైకాలజిస్టులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. ఉచిత సేవల కోసం తమను ఫోన్లో సంప్రదించాలని అన్నారు.. ఏదైనా మానసిక సమస్య గాని మోటివేషన్ తరగతులు నిర్వహించుటకు 9959012366,9704409449,9849212661 సంప్రదించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఆర్ సి ఏ సైకాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ గాలిపల్లి విశ్రాంత ఆర్డిఓ బత్తుల రామదాస్ , విశాంత తహసిల్దార్ విశ్వముఖ చారి నేలకొండ కల్పన, మహేష్, తిరుమల, మమత, రాజశేఖర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## : హెచ్ ఎల్ సి భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



నార్పల(జనం రిపోర్టర్) :: ఏఈ శ్రీనివాసులు..... .నార్పల, మే 5 హెచ్ ఎల్ సి కాలువకు ఇరువైపులా రైతుల ఎవరైనా కాలువ భూమిని ఆక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్ ఎల్ సి ఏ ఈ. శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా నార్పలలో పాత్రికేయులతో హెచ్ ఎల్సీ ఏ ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ నార్పల మండలంలో 92 నుంచి 82 వరకు దాదాపు సుబ్బరాయసాగర్ వరకు పది కిలోమీటర్లు ఆయకట్టును హెచ్ ఎల్సి కాలువపై సోమవారం సాగునీటి సంఘా అధ్యక్షులు గవ్వల పరంధామ తో కలిసి పరిశీలించామన్నారు. ఈ పరిశీలనలో మొత్తం హెచ్ ఎల్ సి కాలువకు ఇరువైపులా సమీపంలోని రైతులు పలు చోట్ల కాలువ భూమిని ఆక్రమించుకున్నారన్నారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తమ పరిశీలనలో హెచ్ ఏల్సి భూమిని ఆక్రమించిన కొందరు రైతులను గుర్తించామన్నారు. తుంపేర పరిధిలో ఎన్ .వెంకటరామిరెడ్డి ఎన్ .లక్ష్మిరెడ్డిలు హెచ్ ఎల్సి కాలవభూమిని ఆక్రమించారన్నారు. ఆక్రమించిన వారికి వారం రోజులు గర్విస్తున్నామన్నారు. ఆ లోపల స్వచ్ఛందంగా తొలగించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరైనా హెచ్ ఎల్ సి కాలువకు ఇరువైపులా ఉన్న భూమిని ఆక్రమించినట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. అలా తొలగించిన పక్షంలో ఆక్రమించిన వారిని సర్వే చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. కాలుపై తాము నెట్టి డ్యూటి, భీ తిరగాలంటే ఈ అక్రమణలతో ఇబ్బంది పడుతునామన్నారు. సాధారణంగా




హెచ్ ఏల్సీ కాలువకు కుడివైపు 8 మీటర్లు ఎడమవైపు 22 మీటర్లు స్థలం ఉంటుందన్నారు. ఆ స్థలంలో సమీపంలో రైతులు ఇది మాదని హద్దులు కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. అని తెలిపారు. ఇది నేరమని అలా ఆక్రమించిన వాటిని తాము పరిశీలించి స్వాధీనం చేసుకొని ఆ రైతులపై క్రిమినల్ చర్యలు చేపడతామన్నారు. రైతుల ఎవరైనా అలా ఆక్రమించి ఉంటే ముందుగానే అప్రమత్తమై కాలువ స్థలాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎల్ సి ఐ శ్రీనివాసులతోపాటు సాగునీటి సంఘ అధ్యక్షులు గవ్వల పరంధామా పాల్గొన్నారు....1..పాత్రికేయులతో మాట్లాడుతున్న హెచ్ ఏల్సి ఏ ఈ శ్రీనివాసులు

## ఆర్ డి టి సేవలు పునరుద్ధరించాలి

పుట్లూరు (జనం రిపోర్టర్) :కేంద్ర ప్రభుత్వం ఎఫ్ ఆర్ సి ఏ ను రెన్యువల్ చేసి ఆర్డిటి సేవలను యధావిధిగా కొనసాగించాలని పుట్లూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య పార్టీ సభ్యులతో కలిసి తహసిల్దార్ కి వినతి పత్రంను అందజేశారు. కరువు జిల్లా అనంతపురం జిల్లాలోకి 1969 వ సంవత్సరంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వ్యవస్థాపకునిగా ఆర్డిటి సంస్థను స్థాపించారు. సంస్థను స్థాపించి నేటికి 56 సంవత్సరాలు పూర్తి చేసుకోవటమే కాకుండా ఉమ్మడి జిల్లాలలో వందలాది గ్రామాలలో ఉన్న నిరుపేదలకు, పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యనందించడంలోనూ, కుంటి, గుడ్డి, మూగ, చెవిటి, గర్భిణీలకు మొదలగు ఆరోగ్య వసతులను కల్పించడంలోనూ, బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి తోడ్పడటంలోనూ ఆర్డిటి సమస్త చేస్తున్న సేవలు ఎంతో మెరుగైనవని మండల కార్యదర్శి తెలిపారు. ఇతర దేశాల నుంచి నిధులను రానివ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సీఏను ఆపేయడం చాలా హేయమైన చర్యని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికి ఎఫ్ ఆర్ సి ఎ ను రెన్యువల్ చేసి మనకేమి ఇబ్బంది సేవలకు అంతరాయం కలగకుండా యధావిధిగా పేదలకు సేవలందించే దిశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి, పెద్దన్న, సూరి, దేవరాజు, బాల రంగప్ప, బాల నారాయణ, పెద్దక్క, నారాయణమ్మ, నాగమనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు గ్లూకోజ్ పంపిణీ చేసిన మనాలి ఠాకూర్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 05. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్, రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామ పర్యటన సందర్భంగా ప్రజల మధ్యకి చేరిన ఆమె, వారి జీవనశైలిని నేరుగా అర్థం చేసుకోవడమే కాకుండా, గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను సమీక్షించారు. పౌరులు ఆమె దృష్టికి తాగునీటి సమస్య, రహదారి పరిస్థితి, పారిశుద్ధ్యం, వైద్యం,



విద్యుత్ సరఫరా వంటి అనేక సమస్యలను తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన మనాలి ఠాకూర్ , "ప్రజల సమస్యలు వినడం మా బాధ్యత. వీటిని వెంటనే శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి సంబంధిత అధికారులకు నివేదించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తాం," అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద శ్రమిస్తున్న కూలీలతో ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మండుటెండలో శారీరక శ్రమకు లోనవుతున్న కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, వారికి గ్లూకోజ్ పానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "కూలీలు సమాజం యొక్క వెన్నెముక సమాజం వారి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మేము నిరంతరం శ్రద్ధ వహిస్తాం,"అని అన్నారు. ఆకెనపల్లి గ్రామ పర్యటనలో మనాలి ఠాకూర్ కి గ్రామస్థులు అద్భుత స్వాగతం పలికారు. గ్రామ మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఆమెను కలసి తమ అభిప్రాయాలను వెల్లడించారు. మక్కాన్ సింగ్ సేవ సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ డి టి సేవలు పునరుద్ధరించాలి




పుట్లూరు (జనం రిపోర్టర్) :కేంద్ర ప్రభుత్వం ఎఫ్ ఆర్ సి ఏ ను రెన్యువల్ చేసి ఆర్డిటి సేవలను యధావిధిగా కొనసాగించాలని పుట్లూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య పార్టీ సభ్యులతో కలిసి తహసిల్దార్ కి వినతి పత్రంను అందజేశారు. కరువు జిల్లా అనంతపురం జిల్లాలోకి 1969 వ సంవత్సరంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వ్యవస్థాపకునిగా ఆర్డిటి సంస్థను స్థాపించారు. సంస్థను స్థాపించి నేటికి 56 సంవత్సరాలు పూర్తి చేసుకోవటమే కాకుండా ఉమ్మడి జిల్లాలలో వందలాది గ్రామాలలో ఉన్న నిరుపేదలకు, పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యనందించడంలోనూ, కుంటి, గుడ్డి, మూగ, చెవిటి, గర్భిణీలకు మొదలగు ఆరోగ్య వసతులను కల్పించడంలోనూ, బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి తోడ్పడటంలోనూ ఆర్డిటి సమస్త చేస్తున్న సేవలు ఎంతో మెరుగైనవని మండల కార్యదర్శి తెలిపారు. ఇతర దేశాల నుంచి నిధులను రానివ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సీఏను ఆపేయడం చాలా హేయమైన చర్యని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికి ఎఫ్ ఆర్ సి ఎ ను రెన్యువల్ చేసి మనకేమి ఇబ్బంది సేవలకు



అంతరాయం కలగకుండా యధావిధిగా పేదలకు సేవలందించే దిశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి, పెద్దన్న, సూరి, దేవరాజు, బాల రంగప్ప, బాల నారాయణ, పెద్దక్క, నారాయణమ్మ, నాగమనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8వ

## శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ పునప్రతిష్ట..



పొన్నూరు మే 5.జనం రిపోర్టర్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రసిద్ధి గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఆధ్యాత్మిక శోభన చాటుతూ శ్రద్ధ భక్తులతో వెలసిన శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 8వ తేదీన ధ్వజస్తంభ పున :ప్రతిష్ట మహోత్సవం జరుగునని ధ్వజస్తంభ దాతలు, నిర్వాహకులు తాడేపల్లి సత్యమూర్తి దంపతులు సోమవారం మీడియాకు తెలిపారు. ధ్వజస్తంభ పున: ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అంగరంగ వైభవంగా జరిగే ధ్వజస్తంభ పున :ప్రతిష్ట కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని తాడేపల్లి సత్యమూర్తి తెలిపారు.

## సెంటినరీ కాలనీ బెట్టింగ్‌కు మరో ప్రాణం బలి....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 05. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ టీ2- 185 క్వార్టర్లో నివసిస్తున్న వేముల విజయ, రవిశంకర్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 పరిధిలోని సీ-5 కంపెనీలో వోల్వో ఆపరేటర్గా పనిచేస్తున్న చిన్న కొడుకు వేముల వసంత్ కుమార్ (27) అయితే కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డ వసంత్ కుమార్ బెట్టింగ్ యాప్‌లో నష్టాలు రావడంతో, గతంలో మందలించి రూ.4 లక్షల వరకు అప్పు తీర్చిన తండ్రి, కానీ మళ్లీ ఆన్‌లైన్ బెట్టింగ్లకు పాల్పడి నష్టాలు రావడంతో ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వసంత్ కుమార్. ఇటువంటి ఆన్ లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి యువత జీవితాలనే పాడు సేసుకొంటూన్నారు కనుక ఇటువంటి ఆన్ లైన్ బెట్టింగ్ లు బ్యాను చేయాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

## పెండింగు బకాయిలను వెంటనే చెల్లించాలి



నార్పల : (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని గడ్డంనాగేపల్లి గ్రామంలో శాఖ సమావేశం పెద్ద పెద్దయ్య అధ్యక్షత సోమవారం ఏర్పాటు చేసారు. ఈ శాఖ సమావేశానికి నార్పల మండల కార్యదర్శి గంగాధర హాజరయ్యారు. గడ్డంనాగేపల్లి లో ఉపాధి హామీలో పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి శ్రామికునికి అడిగిన వెంటనే పని కల్పించాలని, 100 నుంచి 200 రోజుల వరకూ పని దినాలను పెంచి 700 రూపాయల వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని మండల కార్యదర్శి తెలిపారు. అనంతరంగడ్డంనాగేపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన శాఖను 9 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగినది. శాఖ కార్యదర్శిగా బొట్టు నాగేంద్ర, సహాయ కార్యదర్శిగా చంటిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో పి. చిన్న నరసింహులు, చంద్రప్ప, రాముడు, ప్రసాదు, లక్ష్మీనారాయణమ్మ, మారుతి, జి. గంగాధర, కుళ్లాయప్ప నీలావతి, పెద్దక్కయ్య, నాగేంద్ర, సహాయ కార్యదర్శి చాపల రామంజి, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ డీసీసీ అధ్యక్ష పదవి దళితులకే ఇవ్వాలి

## టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హసన్ పర్తి:హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఈసారి దళితులకే అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అధిష్టానాన్ని కోరారు.సోమవారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య మాట్లాడారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ గత చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ పార్టీ కష్ట కాలాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటే దళితులు ఉన్నారని తెలిపారు.అధిష్టానం అగ్రకుల నాయకులకు టిక్కెట్లు ఇచ్చినా..వారిని గెలుపించుకున్నా ఘనత దళితులదన్నారు.ఉమ్మడి డీసీసీలో కూడా దళితులకు తగిన స్థానం దక్కలేదని చెప్పరు. ఇప్పటికయినా డీసీసీ అధ్యక్ష పదవిని దళితులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో.. సిద్దాపురం మాజీ సర్పంచ్ జట్టి యుగంధర్,కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య,జట్టి శ్రీధర్, అర్కిల్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగి ఉన్నతపాఠశాల

## వాచ్ మెన్ కు పూర్వవిద్యార్థులు సహాయం



రాజవొమ్మంగి, మే 05, జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వాచ్ మెన్ గా పని చేస్తున్న కె. వెంకట్రావుకు రూ. 10 వేలు నగదు సహాయాన్ని పూర్వ విద్యార్థులు సోమవారం అందించారు. నేటికీ వెంకట్రావు ఉద్యోగం రెగ్యులర్ కాకపోవడంతో పూర్వ విద్యార్థులు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.1987- 88 సం. లో పదో తరగతి విద్యార్థులు అందించిన నగదుని పూర్వ విద్యార్థులు బుజ్జి, సత్యనారాయణలు అందించారు.జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వెంకట్రావు వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో 60 సం. పూర్తి అవ్వడంతో ఉద్యోగ విరమణ చేయడం జరుగుతుందని హెచ్ ఎం రాజు తెలిపారు.పూర్వ విద్యార్థులు స్ఫూర్తిని జడ్డంగి పెద్దలు అభినందించారు.

## పాకిస్తాన్ దేశ ప్రజలను గుర్తించండి...

## అధికారులకు వినతి పత్రాలు అందచేసిన బీజేపీ నాయకులు



జనం రిపోర్టర్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి సూచన మేరకు బొల్లారం మున్సిపాలిటీ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం పాకిస్తాన్ దేశ వాసులను గుర్తించి బహిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మరియు బొల్లారం పోలీస్ స్టేషన్లో మెమోరాండం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో ఎవరైనా పాకిస్తాన్ దేశానికి సంబందించిన వ్యక్తులు ఉంటే గుర్తించి అలాంటి వ్యక్తులను బహిష్కరణ చేయాలంటూ మున్సిపల్ ఆర్ఓ నరసింహులు, అలాగే బొల్లారం ఎస్ఐ దశరథ కి వినతి పత్రాన్ని బీజేపీ నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, బొల్లారం బీజేపీ ప్రధాన కార్యదర్శి అఖిల్,మోహిత్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చలానాలు వసూలు చేస్తున్న పోలీసులు





జనం న్యూస్ నార్పల : మండల కేంద్ర పరిధిలోని నార్పల క్రాసింగ్ నాలుగు రోడ్ల కూడలినందు ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో పలు వాహనాల పెండింగ్లో ఉన్న చలానాలను, వాహనాల డాక్యుమెంట్స్ లేనటువంటి వాహనాలను శోధించి చలానాలను సోమవారం విధించారు. ఏం సీటు బెల్టు లేకుండా కారు డ్రైవింగ్ చేస్తున్న వారిని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిని, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనాల మీద చలానాలను విధించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, సాకే హరి, సుంకయ్య, నాగరాజు, రాఘవేంద్ర, హెూంగార్డు వీరాంజి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి

## కమిషనర్ కు బీఆర్ఎస్ నాయకుల వినతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో అర్హులైన నిరుపేదలకే ఇండ్లు కేటాయించాలని పట్టణ టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు అక్కల నరసింహులు గౌడ్ చిన్న బాలరాజు అన్నారు. సోమవారం ఆ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ రవిబాబు తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార పార్టీ నాయకుల జోక్యం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలమైన వారి కే ఇండ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. అర్హులకే ఇండ్లు కేటాయించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే అమరచింత పట్టణంలో అపరిచితంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిఆర్ఎస్ కార్మిక నాయకులు అబ్రహం డిమాండ్ చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో సమస్యలు తీష్ట వేశాయని వాటిని పరిష్కరించాలని కమిషనర్నుకోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లెనిన్ రాజకుమార్, షంషీర్ యోహాను, యువరాజు పెద్ద బాలరాజు, డీజే శేఖర్, కోరి శ్రీనివాసులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కరెంట్ పోతే రాజవొమ్మంగి

## బిఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్స్ పోతాయి



రాజవొమ్మంగి, మే 5 జనం రిపోర్టర్:కరెంట్ పోతే రాజవొమ్మంగిలో బిఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్స్ వెంటనే పోతాయి ఎన్ని మార్లు స్థానికులు బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వచ్చినప్పుడు సిగ్నల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఈ మధ్యకాలంలో గాలి అధికం వీస్తూ వర్షాలు కురుస్తున్నాయి దాని వలన కరెంట్ తరచూ పోతుంది కరెంట్ పోయినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణకు

## మక్తల్ బయలుదేరిన మాస్ లైన్ నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి మే 5(జనం రిపోర్టర్) :మక్తల్ పట్టణంలో జరిగిన షాహిద్ భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణకు అమరచింత మండలం నుండి సోమవారం సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాస్ లైన్ నాయకులు కే రాజన్న మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో విప్లవ వీరుడు భగత్సింగ్ విగ్రహావిష్కరణకు భగత్ సింగ్ మేనల్లుడు జగన్మోహన్ సింగ్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య టియుసిఐ రాష్ట్ర నాయకులు రామచందర్ సూర్యం హాజరవుతున్నారని తెలిపారు. భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణకు అమరచింత మండలం నుండి పెద్ద ఎత్తున వివిధ వాహనాలలో మాస్ లైన్ నాయకులు బయలుదేరి వెళుతున్నారని ఆయన అన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ కు

## వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ ఎన్ఎంయూ సభ్యులు



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్) : ఆర్టీసీ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎన్ఎంయు సభ్యులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి కే త్రిమూర్తులు మాట్లాడుతూనేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ 58 డిమాండ్ల లో ఉద్యోగ భద్రత 1/2019 సర్కులర్ను అమలు చేయాలని మెమోరాండం లో ఉన్న సమస్యలు పరిస్కారం కోరుతూ దఫదాపాలుగా మేనేజమెంటు కు మా నిరసన కార్యక్రమలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలో చేసినప్పటికి స్పందించి లేకపోయేసరికి, 5వ దఫాగా సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరాండం లోని సమస్యలు,డిపో సమస్య ల తో కూడిన వినతి పత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు సమర్పించినట్లు ఆయన తెలిపారు. దీంతో డిటి వెంటనే స్పందించి తక్షణమే ప్రభుత్వానికి అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కె కామేశ్వరరావు,కె ప్రవీజ్, పి శ్రీనువాసరావు,రమణ, శివ,కె రాజు, కె ఎస్ నారాయణ తదితరులు ఉన్నారు.

## ఈనెల 7వ తేదీన

## శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వార్షిక దివ్య కళ్యాణం

ఏలేశ్వరం(జనం రిపోర్టర్) :అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఈనెల ఏడవ తేదీ బుధవారం నుండి 13వ తేదీ మంగళవారం వరకు జరుగుచున్నవి అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఈవో వీర్ల సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు దివ్య కళ్యాణం గురించి సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులకి తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ స్వామివారి కల్యాణానికి అందరూ రావాలని స్వామివారికి 7.5.25 బుధవారం. సాయంత్రం.4. గంటల నుండిస్వామి అమ్మవారిని,పెళ్ళికొడుకు పెళ్ళి కుమార్తె ముత్తయిదులు పసుపు దంచడం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని తర్వాత రోజు 8.5.25 గురువారం రాత్రి 9.00 గంట నుండి స్వామివారి కళ్యాణం పాల్గొని స్వామివారి ఆశీస్సులతో పాటు దేవస్థానంవారు తీర్థ ప్రసాదాలు,తలంబ్రాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు.11.5.25 ఆదివారం నాడు సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువున స్వామివారి రథోత్సవంలో భక్తులు పాల్గొనాలని.13.5.25.మంగళవారం నాడు రాత్రి 7.30 నిత్యకళ్యాణ మండపంలో స్వామివారు పుష్పయోగ మహోత్సవం జరుగుతుంది అన్నారు. మహిళా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలతొ పాటు జాకెట్ ముక్క పసుపు కుంకు తీసుకోవాలని ఆయన తెలిపారు.స్వామివారికి జరిగే ప్రతి కార్యక్రమం స్వామివారి చకస్థానం స్వామి వారి కొండ దిగువన జరిగే స్వామివారి సేవలో భక్తులందరూ స్వామివారి సేవ చేసుకోవాలని ఆయన కోరారు.

## రామగుండం ఏరియా

## 1లో పెద్ద ఎత్తున త్వరలో "జాబ్ మేళా"

## -ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్...

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 05.గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం, సింగరేణి సిఎం.డి ఎన్. బలరాం సూచనల మేరకు, రామగుండం ఏరియా-1లో త్వరలో "జాబ్ మేళా" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించుటకు సోమవారం ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన, ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జియం తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా, తలపెట్టిన "జాబ్ మేళా" కార్యక్రమానికి సంబందించిన పనుల పురోగతి గురించి, చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహిచడం జరిగింది. ఇట్టి "జాబ్ మేళా" కు సంబందించి హైదరాబాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి,కంపెనీల యొక్క ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కంపెనీలలో పని చేయుటకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పించుటకు త్వరలో ఇంటర్వ్యు ఆధారంగా ఎంపిక చేసి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతందని తెలిపారు. ఇట్టి "జాబ్ మేళా" నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా, సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జియం లలిత్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు పదవ తరగతి నుండి పిజి, సాంకేతిక విద్య, ఇతర పై చదువులు చదివిన వారు 2 పాస్ పోర్ట్ సైజ్ పొటోలు, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫిలతో అర్జీ .1 జివిటిసి నందు ధరఖాస్తులను స్వయంగా అందజేయలని జియం తెలియజేసారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9491144252 నెంబరుకు సంప్రదించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారుల ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వర ప్రసాద్, లక్ష్మి రాజం, ధనలక్ష్మి బాయి, రాజేష్ కుమార్, అశోక్ రావు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

